

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 01 ఆగష్టు 2025 పేజీలు : 04


# సంచార జాతులు మన సంస్కృతి సాంప్రదాయాలకు వారధులు

## - రాష్ట్రంలో చిట్టచివరి గ్రామం వరకు పార్టీని విస్తరిస్తాం - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ .మాధవ్



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్

**శ్రీ సత్యసాయి జిల్లా, జులై 31, ప్రభాతవార్త ప్రతినిధి**

సంచార జాతులు మన సంస్కృతికి ,సాంప్రదాయానికి వారదులు అని అదే నినాదంతో 56 జాతులతో కలసి సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిఎం.శేఖర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చిట్ట చివరి గ్రామం వరకు భారతీయ జనతా పార్టీని విస్తరిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీని విస్తరించడంలో భాగంగా ప్రతి గ్రామానికి పార్టీ శ్రేణులు వెళ్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలోని చిన్నచిన్న జాతుల వద్దకు వెళ్లాలనే ఉద్దేశంతో ఆగస్టు 30వ తేదీ విజయవాడలో పెద్ద సదస్సు నిర్వహించ బోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా ఆగస్టు మూడవ తేదీ విజయవాడలో సంచార జాతుల స్థితిగతుల అధ్యయనంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ బోతున్నామన్నారు. “అనంత“ అనే పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు హార్టికల్చర్ క్లస్టర్ హబ్ రాబోతుందని, అనంత అనే బ్రాండ్ ద్వారా అరటి, దానిమ్మ, జామ, డ్రాగన్ ఫ్రూట్ లను ఎంపిక చేయడం జరిగిందని, దేశంలో 24 క్లస్టర్లు మంజూరు కాగా అనంతపురం జిల్లాలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మామిడి పంట సాగుకు మన ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందిందని, మామిడికి ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో తాగునీటి సౌకర్యం తో పాటు వైద్య సౌకర్యాలు అందుతున్నాయని జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి బాబా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ వంద రూపాయల కాయిన్ విడుదల చేయబోతున్నామన్నారు. శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు ఈ ఏడాది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారని, ప్రధాని మంత్రి రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పుట్టపర్తికి ఐటీ టెక్నాలజీకి సంబంధించిన పరిశ్రమలు రాబోతున్నాయని ఆయన తెలిపారు.

# హిందూపురం అభివృద్ధికి బాలయ్య మాస్టర్ ప్లాన్

## ఢిల్లీలో ఐదుగురు కేంద్ర మంత్రులతో భేటీ





గడ్కరికి వినతిపత్రం ఇస్తున్న బాలయ్య, లోక్ సభ స్పీకర్‌తో బాలయ్య తదితరులు

**హిందూపురం జులై 31 ప్రభాతవార్త**

ఏపీలోనే హిందూపురం నియోజకవర్గాన్ని మోడల్ గా చేయాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు రంగంలోకి దిగారు. ఒకవైపు సినిమాల షూటింగ్ బిజీ షెడ్యూల్, మరోవైపు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ బాధ్యతలు ఉన్నప్పటికీ నిత్యం హిందూపురం అభివృద్ధి కోసమే తపన పడే బాలయ్య ఏకంగా కేంద్ర ప్రభు త్వ పెద్దలతో కలిసి పురం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా బుధ, గురువారం లో ఢిల్లీలో బిజీ బిజీగా పర్యటించి లోకసభ స్పీకర్, ఐదుగురు కేంద్ర మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, కార్మిక శాఖ మంత్రి మాండవీయ, హౌసింగ్ అండ్ అర్బన్ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ కట్టర్, పెట్రోలియం శాఖ మంత్రి హరదీప్ సింగ్ లతో భేటీ అయ్యారు. జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురానికి 28 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించి ట్రాఫిక్ సమస్య తీర్చేందుకు రూపొందించిన ప్రణాళికను గడ్కరికి అందించారు. కొడికొండ శిర జాతీయ రహదారి ని ప్రస్తుతం పులివెందుల కదిరి బెంగళూరు వెళ్లే మరో జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు ప్రతిపాదనలను అందజేశారు. కగ్గలు వద్ద జాతీయ రహదారి నుంచి కొత్తగా కిరికేర, బేవనహళ్లి, సేవామందిరం, పరిగి లను కలుపుతూ లింక్ హైవే ను ఏర్పాటు చేయాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు అయితే హిందూపురం లో భారీ వాహనాల వల్ల కలిగే ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎక్కడలేని విధంగా హిందూపురం నియోజకవర్గం లోని తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ ప్రాంతంలో అత్యధికంగా పరిశ్రమలు ఉన్నందున వేలాదిమంది కార్మికుల కోసం ఈఎస్ఐ 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని కార్మిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి లిఖితపూర్వకంగా బాలయ్య కోరారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో పేదలకు



కేంద్రమంత్రి మాండవీయతో..

పెద్ద సంఖ్యలో ఇండ్ల నిర్మాణాన్ని కల్పించేందుకు హౌసింగ్ శాఖ నుంచి విరివిగా నిధుల మంజూరు చేయాలని ప్రత్యేకంగా ఆ శాఖ మంత్రిని కోరారు. కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి పనుల కోసం చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేశారు. కాగా బాలయ్య తో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, విశాఖపట్నం ఎంపీ బాలయ్య చిన్నల్లుడు భరత్ తదితరులు ఉన్నారు.

# దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలు అందించిన నేతగా మోడీ

## నిబద్ధతతో పని చేసినందుకే మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష హోదా మంత్రి సత్య కుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్

**పుట్టపర్తి టౌన్, జులై 31,ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన శోభయాత్ర మరియు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా జరిగింది. గురువారం జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని విద్యాగిరి నుండి ఆర్.వి.జే. కళ్యాణ మండపం వరకు జరిగిన శోభయాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన జవహర్లాల్ నెహ్రూ తర్వాత నరేంద్ర మోడీ మొదటి స్థానంలో ఉన్నారన్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశ పటం పై తన గుర్తింపు మరింత బలంగా చాటిందన్నారు. ఇది ప్రతి దేశ పౌరునికి గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. నిబద్ధతతో పని చేసినందుకే రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ కి అవకాశం దక్కిందన్నారు. ఆయనకు నిబద్ధత అహంభావం లేని ఆచరణ కార్యకర్త స్థాయిలో మొదలై విశ్వాస ప్రయాణం ఫలితమేనన్నారు. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరసలోకి రావచ్చన్నారు. రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా ఢిల్లీ నేతలతో చర్చలు జరిపి రాష్ట్రాన్ని మరియు శ్రీ సత్య సాయి జిల్లాని అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ శాయశక్తుల ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, బిజెపి జిల్లా ఇన్చార్జి బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 నెలల్లో ఎన్నికలు...ముందుంది ముసళ్ల పండుగ..!!

- బాబు పాలనలో...కూటమి హామీలు గోవిందా...గోవిందా - కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాల్లో భారీ అవినీతి, సవితమ్మ అడ్డా నుండి కర్ణాటకకు ఇసుక రవాణా - కియా అనుబంధ సంస్థలపై మంత్రి అనుచరుల బెదిరింపులు దారుణం - మంత్రి సవితపై మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఫైర్ - గోరంట్ల మండలంలో ఐదు పంచాయతీల్లో రీ కాల్ చంద్రబాబు కార్యక్రమాలు







క్యూఆర్ కోడ్ గురించి ప్రజలకు వివరిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ , సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ , ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న మాజీమంత్రి

**గోరంట్ల, జులై 31 ప్రభాతవార్త**

పెనుకొండ నియోజకవర్గంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవితమ్మ అనేక అక్రమాలకు పాల్పడుతోందని ఏకంగా ఆమె అనుచరులు కియా అనుబంధ సంస్థల పరిశ్రమలపై దౌర్జన్యాలు, దాడులకు పాల్పడతున్నారని మాజీ మంత్రి, వైసిపి జిల్లాఅధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రీకాల్ చంద్రబాబు కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలంలోని ఐదు పంచాయతీల్లో ఆమె గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలంలోని గడ్డంతాండ, మందలపల్లి, కరావులపల్లి తండా, గంగంపల్లి, వెంకటరమణపల్లి పంచాయతీ గ్రామాల్లో మాజీమంత్రి ఉషశ్రీచరణ్ మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వ పాలనను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌తో పాటు మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మాజీ అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల రమణారెడ్డి, జెడ్పిటిసి పాలె జయరాంనాయక్, ఎంపిటిసి ఓబుల్‌రెడ్డి, జై చంద్రరెడ్డి, అశోక్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఆమె గ్రామాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ పెనుగొండ నియోజకవర్గంలో మంత్రి సవితమ్మ సొంత లాభం కోసం ప్రాకులాడుతున్నారని కుట్టు మిషన్ల ఏర్పాటులో పెద్దఎత్తున నిధులు చేతులు మారాయని, ఏకంగా కియా అనుబంధ సంస్థలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు దౌర్జన్యాలకు దిగుతున్నారని తీవ్ర స్థాయిలో ఆమె ఆరోపణలు గుప్పించారు. వచ్చే 18 నెలల్లో రాష్ట్రంలో జెమిలి ఎన్నికలు రాబోతున్నాయని చంద్రబాబుకు ముందుంది ముసళ్ళ పండుగని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోలేక చేతులు ఎత్తేసిందని పేదలకు ఎవరైనా సహాయం చేయండి అంటూ అడుక్కునే దీనస్థితికి దిగజారిందని ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలనపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మద్యం పాలసీ పేరుతో జరుగుతున్న తంతు అలాంటిదేనని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బూదిలి సర్పంచు రామాంజనేయులు, పాలసముద్రం మూర్తి, గుడిసె నాగరాజు, మందలపల్లి గిరి, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో నిఘా నేత్రాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి : జిల్లా ఎస్పీ వి.రత్న

## - కమాండ్‌కంట్రోల్ రూమ్, మహిళా రక్షణ విభాగంను ప్రారంభించిన జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే







కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వి.రత్న

**కదిరి, జులై 31 ప్రభాతవార్త**

.ప్రస్తుత కాలంలో నేరాలు అదుపు చేయడంలో, నేరస్తులను కనిపెట్టడంలో నిఘా నేత్రాల వినియోగం ఎంతో అవసరమని, సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కమాండ్‌కంట్రోల్ రూమ్‌తోపాటు, సిసి కెమెరాల ఏర్పాటు, మహిళా రక్షణ విభాగాన్ని జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు ప్రారంభించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు ఎమ్మెల్యే కందికుంట రూ.43 లక్షల సహాయాన్ని అందించేందుకు సహకరించడంతోపాటు నిఘా నేత్రాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వితరణ చేసిన పట్టణ ప్రముఖులకు ఈ సందర్భంగా దుశ్శాలువాతో సత్కరించి అమర్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ..పట్టణ ప్రాంతంలో ముఖ్యమైన కూడలిలు, విద్యాలయాలు, ప్రార్థన మందిరాలు, జన సంచారం గల అన్ని ప్రదేశాలలో సిసి కెమెరాలను అమర్చి ప్రజలకు మరింత రక్షణ కల్పించే విధంగా చర్యలు తసీఉకున్నామన్నారు. ఐదు సబ్ డివిజన్లలు, 16 బార్డర్ పోలీస్‌స్టేషన్‌లు ఉన్న అతి పెద్ద జిల్లా అని జిల్లా వ్యాప్తంగా 3,500 సిసి కెమెరాలు అమర్చే విధంగా టార్గెట్లు పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే 3వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, శాంతిభద్రలను దృష్టిలో ఉంచుకుని నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిత్యం వీటిని పోలీసులు పర్యవేక్షిస్తారని ఎస్పీ తె లిపారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల నేర ప్రవృత్తి గల వారిపై నిఘా పెట్టి నేరాలు నియంత్రించ వచ్చని అలాగే నేరాలు ఛేదించడానికి ప్రజల భద్రతకు శాంతి భద్రతల పరిరక్షణలోనూ నేరస్తులను పట్టుకోవడంలో కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అదే విధంగా మహిళల భద్రత కోసం మహిళ రక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళ ఎస్ఐని కూడా నియమించామన్నారు. ప్రధానంగా మహిళలు చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణ కోసం నిరంతరం ఈ మహిళ్యా రక్షణ విభాగం అందుబాటులో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ..పట్టణంలో ఆచారాలు, సాంప్రదాయలు అర్థం చేసుకుని విధులు నిశ్వార్థంగా నిర్వర్తించాలని, నేరాల నియంత్రణకు కమాండ్‌కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పట్టణంలో నేరాల నియంత్రణఖు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. కదిరి ప్రాంతాన్ని జిల్లాలోనే అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో అందరూ కలిసి పని చేయాలని, ఈ ర్పఆంతానికి పోలీసులు బాగా పని చేసి మంచి ఫలితాలు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్, నిఘా నేత్రాలు వితరణ చేసేలా సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్‌కు, పలువురికి జిల్లా ఎస్పీ చేతులు మీదుగా దుశ్శాలువాలు కప్పి సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివనారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, ఆర్‌డిఓ వివిఎస్ శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, సిఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ కైన్సిలర్లు పాల్గొన్నారు.

# సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనం ఎప్పుడు ఇస్తారు.

- గౌరవ వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వం. - పంచాయతీలకు ఇవ్వవలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వం
- పంచాయతీకి రావలసిన నిధులతోపాటు గౌరవేతనం వెంటనే అందించాలి సర్పంచులు ఎంపీటీసీలు డిమాండ్

**అనంతపురం రూరల్, జులై 31 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని సర్పంచులకు, ఎంపీటీసీలకు ఇచ్చే గౌరవ వేతనం ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా గౌరవ వేతనం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని పలువురు సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలకు ఇవ్వవలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయకుండా కూటమి ప్రభుత్వం మా నిధులను దారి మళ్లించి ఆ నిధులను పంచాయతీలకు అందించకుండా నిర్లక్ష్యంగా ఆహ్వానించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు గౌరవ వేతనం ఇవ్వడం ఆపేసిందా, ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఎమ్మెల్సీల కు మాత్రం నెలలో లక్షలలో గౌరవేతనం చెల్లిస్తుందని, కానీ మాకు ఇవ్వవలసిన నెలనెలా ఇచ్చే వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వకుండా సర్పంచులను, ఎంపీటీసీలను అగౌరపరుతు పంచాయతీలకు రావలసిన నిధులతో పాటు గౌరవేతనం వెంటనే విడుదల చేసి అందించాలని సర్పంచులు ఎంపీటీసీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలోని సర్పంచ్లను ఎంపీటీసీలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ సమాజంలో సర్పంచులకు ఎంపీటీసీలకు ఎంపీటీసీలు అయిన మాకు విలువ లేకుండా చేయడంతోపాటు గ్రామాల్లో జరిగే అనేక కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులుగా మాకు ఎటువంటి సమాచారం లేకుండా కేవలం గ్రామస్థాయి టిడిపి నాయకుల ను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో ఎల్లకాలము కూటమి ప్రభుత్వమే ఉండదని కొన్ని రోజులు వెలుగు, కొన్ని రోజుల చీకటి ఉన్నట్లు, ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండొచ్చు రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని అప్పుడు కూడా కూటమి ప్రభుత్వం నేర్పించిన విధంగానే మేము కూడా సాగించడం జరుగుతుందన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీకి రావలసిన పదార్థాల ఆర్థిక సంఘం నిధులు, స్టాంపు డ్యూటీ నిధులతో పాటు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే అందించాలని వారు కోరారు.

# హంద్రీనీవా నీటి ఎత్తిపోతలలో సరికొత్త రికార్డు..!


- రాగులపాడు నుండి 9 పంపులతో ఎత్తిపోతలు
- జీడిపల్లి నుంచి పీఏబీఆర్‌కు చేరుతున్న నీరు



రాగులపాడు గ్రామంవద్దగల హంద్రీనీవా 8వ ఎత్తిపోతల పంప్‌హౌస్ నుండి 9 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువకు నీటి ఎత్తిపోతలో సరికొత్త రికార్డు నెలకొంది. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంవద్దగల 8వ పంప్‌హౌస్ నుండి 9 పంపులతో నీటిని ఎత్తిపోస్తున్నారు. పంప్‌హౌస్‌లో 12 పంపులు ఉండగా 9 పంపుల నుండి దిగువకు జీడిపల్లి జలాశయం వైపునకు 2,624 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. 2013 నుండి హంద్రీనీవా కాలువకు నీరు వస్తుండగా ప్రతి ఏడాది గరిష్టంగా 6 పంపులతో మాత్రమే నీటిని ఎత్తిపోసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హంద్రీనీవా ప్రధాన కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని నిర్ణయించి కేవలం 100 రోజుల్లోనే మొదటి దశలో పనులను పూర్తి చేయించడంతో ప్రస్తుతం గరిష్టంగా నీటి ఎత్తిపోతలు జరుగుతున్నాయి. హంద్రీనీవాకు జులై 17న కర్నూల్ జిల్లా మల్యాల వద్ద నుండి నీటి విడుదల జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 22వ తేదీ నుండి నీటి ఎత్తిపోతలు ప్రారంభంకాగా అతితక్కువ సమయంలోనే 1.68 టీఎంసీల నీటి సామర్థ్యంగల జీడిపల్లి జలాశయం నిండటంతో అక్కడి నుండి నీటిని పీఏబీఆర్ జలాశయం విడుదల చేస్తున్నారు. 11.10 నీటి నిల్వ సామర్థ్యంగల పీఏబీఆర్ జలాశయం ఉమ్మడి అనంతపురం జిల్లా తాగునీటి అవసరాలను తీర్చుతున్న విషయం తెలిసిందే. ఈ జలాశయంలో 5 నుండి 6 టీఎంసీల నీటిని నింపనున్నారు. ఈ ఏడాది హంద్రీనీవాకు 40 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించిన విషయం తెలిసిందే.



లత్తవరం గ్రామంవద్ద నిండుగా ప్రవహిస్తున్న హంద్రీనీవా ప్రధాన కాలువ

02ATP27_02ATP27.qxd 31-07-2025 PM 10:29 Page 1



# అమ్మ చేతి వంట కమ్మదనం

**హిందూపురం జులై 31 ప్రభాతవార్త**

బయట దొరికే శీతల పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల ఆహారం కంటే అమ్మ చేతి వంట ఎంతో కమ్మదైనదని డాక్టర్ కేశవులు పేర్కొన్నారు. జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 29 వ "సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య "బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం సేవామందిర్ (పరిగి మండలం)లోని ఎ.ఎం. లింగన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు, కార్యక్రమం కోఆర్డినేటర్, హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్, చిన్న పిల్లల వైద్యులు కె.కేశవులు ,స్థానిక వైద్యులు డా. రామచంద్ర రావు, ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు ఆరోగ్యం పై అవగాహన సూత్రాలను డాక్టర్లు వివరించారు. పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం ఉత్తమమని, హానికరమైన రంగు, రుచి, వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం, శీతల పానీయాలు, అధిక మోతాదులో షుగర్ కలిపివున్న పళ్ళ రసాలు(పండ్లు తినాలి)అధిక క్రొవ్వు, ఉప్పు, తీపి ఉన్న జంక్ ఫుడ్ దూరంగా ఉండాలని చెప్పారు. నిత్యం ఒకగంట వ్యాయామం చేయాలని, మొబైల్ ఫోన్ కు దూరంగా (రోజుకు 2గంటలు మించకుండా )ఉండాలని, రాత్రి 10గంటలకెల్లా నిద్రకు ఉపక్రమించాలని సూచించారు. సమాజాన్ని ఇబ్బంది పెడుతున్న మత్తు మందుల బారిన పడకుండ చురుకుగా దూరంగా ఉండాలని, సీజన్లో లభ్యమయ్యే వివిధ రకాలు పండ్లు తినడం మొదలగు విషయాలు సవివరముగా పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు.

# బుడిమేపల్లిలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

**బ్రహ్మసముద్రం జులై 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బుడిమేపల్లి గ్రామమునందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీయందు ఆర్డిటి కార్యాలయంలో పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగింది ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి ప్రసంగిస్తూ గ్రామమునందు కులమత భేదం లేకుండా పౌరులందరూ సమానంగా నివసించాలని ప్రతిఒక్కరు సమాజంలో నివసించేందుకు రాజ్యాంగం రూపొందించారని కావున ప్రతిఒక్కరు సమానత్వంగా ఉండాలని తెలియచేశారు ఈ సందర్భంగా కాలని వాసులు తహశీల్దారుకు పిర్యా డు చేస్తు కాలనీలోని ఆర్డిటీ పాఠశాల యందు ప్రతిరోజూ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు పోలీసులు ఈ సమస్య గూర్చి తేలి చేసిన పట్టించుకోవడం లేదని తెలియ చేశారు.స్పందించిన తహశీల్దార్ పోలీసు అధికారుకి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ సుమతి . ఎంపి డి ఓ రంగనాయకులు. అర్ ఐ నాగిరెడ్డి.ఎ ఎస్ డబ్ల్యూ శ్రీనివాసులు. వీఆర్ ఓ హనుమంత రావు.పంచాయతీ కార్యదర్శి యోగేష్.క్లస్టర్ ఇన్చార్జి నాగరాజు.మాజీ డీలర్ తిప్పేస్వామి.మరియు సచివాలయ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరెహాళ్ జులై 31 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్య క్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరు లను ఆశీర్వదించా రు. గురువారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో జరిగిన చెరువుదొడ్డి వారి పెళ్లి పిలుపు మేరకు ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు, మిత్రులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మి, సోమశేఖర్ దంపతు లఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు ఓంకార్ ప్రకాష్, త్రివేణి లను దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవ సమితి సభ్యులు విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి, లాలెప్ప, గొల్లపల్లి వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ గోపురంనకు నివేదిక తయారు చేస్తున్నాం

## ఎండోమెంట్ అధికారిని హరిత

**కనేకల్లు జూలై 31 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మాల్యాం మాల్యాం గ్రామంలో గల అతి పురాతనమైన దేవాలయం కల్లేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ అధికారులు తోడ్పాటు అందించాలని మాల్యాం గ్రామస్తులు విన్నవించారు. గురువారం స్థానిక శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయమును అనంతపురం ఎండోమెంట్ ఏఈ అధికారిని హరిత మరియు ఏవో దేవదాస్ బసవేశ్వర స్వామి దేవాలయం గోపురం ఎస్టిమేషన్ కోసం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గాజుల విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయం అతి పురాతమైనది చాలా ప్రసిద్ధిగాంచిందని తెలిపారు ఎండోమెంట్ అధికారులు ఆలయ అభివృద్ధికి చేయూతనందించి భక్తుల మనోభావాలను గౌరవించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త గాజుల విజయ్ చంద్రశేఖర్ గౌడ్ శరభన గౌడ్ మహేష్ గౌడ్ కృష్ణ శివ బసవన్న గౌడ్ నరేంద్ర స్వామి కరణం స్వామి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయ మును సందర్శించిన అధికారులు

# మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన లో వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరెహాళ్ జులై 31 ప్రభాతవార్త**





మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్య క్షులు నాయకుల బండి క్రిష్టప్ప మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టితనభక్తిని చాటు కున్నారు. గురువారం గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామంలో స్థానిక వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కమిటీ సభ్యులు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు, ఆ సామాజిక వర్గం పెద్దలు, యువకుల పిలుపుమేరకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులుగా ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులతో కలిసి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహంకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ, సభ్యులు అర్చకుల మంత్రోచ్చారణ, వేదమంత్రాలతో ప్రత్యేక పూజల అనంతరం మహర్షి విగ్రహమును ఆవిష్కరించి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తదితర అంశాలపై నినాదాలు చేశారు. స్థానిక వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు కార్యక్రమం హాజరైన రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు తదితరులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవాసమితి సభ్యులు మాజీ కౌన్సిలర్ పై తోట సిద్ధప్ప, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, బోయపాటి మురళి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తప్ప, గొల్లపల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అధ్యక్షులు బండి తదితరులను సన్మానిస్తున్న దృశ్యం

# కమిషనర్‌కు చైర్మెన్ శుభాకాంక్షలు

**హిందూపురం టౌన్ జులై 31 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గురు వారం హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ కమిషనర్ మల్లికార్జున కు మున్సిపల్ కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పదోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



కమిషనర్ మల్లికార్జునకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

# దాత శ్రీనివాసులు ఔదార్యం...

## రూ 50 వేల సొంత వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు



సీసీ కెమెరాలు చూపుతున్న శ్రీనివాసులు

**హిందూపురం టౌన్ జులై 31 ప్రభాతవార్త**

హిందూపురం మండలం సంతేబిదనూరు గ్రామంలో ఈడుగ శ్రీనివాసులు సొంత వ్యయంతో గురువారం ప్రధాన కూడలిలలో సోలార్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయించారు. రూ 50 వేలతో సిసి కెమెరాలు కొనుగోలు చేసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భద్రతా దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు దాత శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఈడిగ శ్రీనివాసులను పలువురు అభినందించారు.

# అభివృద్ధి పనులు పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న జనరల్ మేనేజర్

**హిందూపురం టౌన్ జులై 31 ప్రభాతవార్త**

హిందూపురం రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం రైల్వే శాఖ జనరల్ మేనేజర్ శ్రీ ముకుల్ శరన్ పరిశీలించారు. అదేవిధంగా హిందూపురం రైల్వేస్టేషన్లో సమస్యలను స్థానిక అధికారులతో అడిగి తెలుసుకున్నారు అమృత్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తిచేయాలని సూచించారు. రైల్వే స్టేషన్లో సౌకర్యాలు, సేవలపై ఆరా తీశారు. రైల్వే స్టేషన్ అంతా తిరిగి పరిశీలించారు.

# ఎంఈఓ 1 ఇన్‌ఛార్జ్‌గా ఉమాపతి బాధ్యతలు స్వీకరణ

**కంబదూరు, జూలై 31, ప్రభాతవార్త**



బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

కంబదూరు మండలం ఎంఈఓ 1 ఇన్‌ఛార్జ్‌గా ఉమాపతి గురువారం మండల విద్యాధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈఓ 1గా పనిచేస్తున్న విజయ కుమారి రెగ్యులర్ స్థానమైన కళ్యాణదుర్గంకు వెళ్లారు. అనంతపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2 లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉమాపతికి జిల్లా విద్యాశాఖ అధికారులు కంబదూరు ఎంఈఓ 1 బాధ్యతలు అప్పగించడం తో బదిలీపై కంబదూరుకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ టియు నాయకులు నారాయణ ఆనందరాజు, సిద్దేశ్వర జొనాథన్, లక్ష్మి, లక్ష్మి దేవి, సరస్వతి, నీలి హనుమంత రాయుడు, కార్యాలయ సిబ్బంది రాజు, రవి, రజాక్, కరుణ, రఘు తదితరులు పాల్గొన్నారు.



బెలుగుప్ప ట్రైనీ ఎస్ఐ జి.మహేష్

# బెలుగుప్ప ట్రైనీ ఎస్ఐగా జి.మహేష్

**బెలుగుప్ప, జులై 31 ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ట్రైన్ ఎస్సైగా జి.మహేష్ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లాకు చెందిన జి.మహేష్ 2024-25 బ్యాచ్‌కి చెందిన ట్రైనీ ఎస్సైగా ఐదు నెలల పాటు బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో శిక్షణ పొందనున్నారు. కొత్తగా వచ్చిన ట్రైన్ ఎస్సై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విధానం, ప్రజలతో వ్యవహరించే తీరు, కేసులు నమోదు, దర్యాప్తు తదితర అంశాలపై శిక్షణ తీసుకునేందుకు బెలుగుప్ప పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు ఎస్సై శివ తెలిపారు.

# మంత్రి సవితమ్మ చొరవతో మూడేళ్ల దారి సమస్య పరిష్కారం

**మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మరియు తెలుగు తమ్ముళ్ల కీలకపాత్ర.**

**గోరంట్ల జులై 31 ప్రభాతవార్త**



దారి పరిష్కారంలో పార్టీ నాయకులు, అధికారులు

మండలంలోని గంగంపల్లి పంచాయతీ పరిధిలోని డి గంగంపల్లి గ్రామం లోని వంద మంది రైతులకు సంబంధించి పొలాలకు వెళ్ళుటకు రహదారి లేక గత మూడు సంవత్సరాలు గా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని రైతుల పొలాలకు వెళ్ళుటకు రహదారి కోసమని స్వయానా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చొరవ తో ఓ కొలిక్కి రావడం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాలతో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, చెన్నూపాటి లక్ష్మినారాయణ, గోరంట్ల సీఐ బోయ శేఖర్ చొరవ తో మరియు మండల తహసీల్దార్ మారుతీ ప్రసాద్ సమక్షంలో సర్వేయర్ తాతయ్య మరియు వారి సిబ్బంది తో కలసి రైతుల పొలాలకు వెళ్ళుటకు రహదారి కోసం ముకుమ్మడి సర్వే నిర్వహించి రహదారిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో రాజేంద్ర, నరేంద్ర, సక్రునాయక్, శెంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

**కంబదూరు, జూలై 31, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి పదవి విరమణ పొందిన లలితమ్మ జాన్ శాస్త్రి దంపతులకు ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమానికి ఎంఈఓ 1 ఉమాపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో లలితమ్మ అందించిన సేవలను కొనియాడారు. ప్రధానంగా విద్యార్థికి ప్రాథమిక దశ నుండి విద్యాబుద్ధులు నేర్పించడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓబులపతి, ప్రధానోపాధ్యాయులు కృష్ణ నాయక్, ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి , మున్సిపల్ కౌన్సిలర్ ఐ సుధీర్, ఎస్‌టియు, ఉపాధ్యాయ సంఘాల నేతలు నారాయణ నాగరాజు, ఆనంద్ రాజు, నీలి హనుమంత రాయుడు తదిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

# స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి..! ..

## మీ సమస్యమా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్ జులై 31 ప్రభాతవార్త**



ఫిర్యాదులను స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్యమా బాధ్యత కార్యక్రమం గురువారం 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డికాలనీ సచివాలయంవద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాలశ్రీరామ్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీఇచ్చారు.మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశానవాటికలోకూడా స్థలం ఉండటం లేదన్నారు. ఈసమస్యకు పరిష్కారం చూపించాలని పట్టణవాసులు కోరారు. ఈవిషయంపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక నాయకులు తీసుకునే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందనిమొత్తం అన్నిసచివాలయంలో పరిధిలో సమస్యలు స్వీకరించిన తర్వాత వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని శ్రీరామ్ స్పష్టంచేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్, కమతం కాటమయ్య, సనదా రాఘవ, జింక పురుషోత్తం, భీమినేని ప్రసాద్, మాధవరెడ్డి, తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెజిబివి కళాశాలలో మిగులు సీట్లకు దరఖాస్తులు చేసుకోండి ప్రిన్సిపాల్ రమాదేవి

**గుడిబండ 31 ప్రభాతవార్త**



ప్రిన్సిపాల్ రమాదేవి

మండల పరిధిలోని కరికెర గ్రామంలో ఉన్న కస్తూరీబా గాంధీ కళాశాలలో ఎంపిసి గ్రూప్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 32 సీట్లు, ద్వితీయ సంవత్సరం 28 మిగులు సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్మిషన్లకు ఈ నెల 2 న చివరితేదీ అని కావున ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సేవలు ఉన్నాయని తెలిపారు.

# గవిమఠ సంస్థానం ఆస్తుల పరిరక్షణే నా ధ్యేయం

**-ఉత్తరాధికారి జదగ్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్, కర్నాటక ఇతరత్రా ప్రాంతాల్లో ఉన్న గవిమఠ సంస్థానం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా వాటిని పరిరక్షించడమే తన ధ్యేయమని ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి అన్నారు. పట్టణంలోని గవిమఠంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 2018లో అప్పటి దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఉత్తరాధికారి అయిన తనకు మఠం ఆస్తులను కాపాడటానికిగాను 12వేల రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని మఠం సహాయ కమీషనర్, మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారన్నారు. నాటి నుండి తాను అప్పజెప్పిన బాధ్యతను నిర్వహిస్తూ వస్తున్నానన్నారు. ఇందులో భాగంగా కర్నాటక రాష్ట్రంలోని చిత్రదుర్గ్ జిల్లా కృష్ణారాజపురంలో ఉన్న (సర్వే నంబర్ 39) 10 ఎకరాల వ్యవసాయ భూమిని గవిమఠం శాఖకు సంబంధించిన జాగీరు బుడ్డనహల్లి అర్చకులకు ధూపదీప నైవేద్యానికి ఇచ్చిన భూమిని 2003వ సంవత్సరంలో అక్కడి రెవెన్యూ కార్యాలయంలో అక్రమంగా తమ పేరు మీదకు మార్చుకున్నట్లు తెలిసిందని ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి తెలిపారు. దీంతో తాను అక్కడి రెవెన్యూ, ఉన్నతాధికారుల దృష్టికి సాక్షాధారాలతో సహా ఈ ఆస్తి ఉరవకొండ గవిమఠ సంస్థానంకు చెందినదిగా నిరూపించానన్నారు. అర్చకులు కేవలం అనుభవదారులేగాని పేరు మార్చుకోవడం, విక్రయించుకోవడానికి వీలులేదని అధికారులు స్పష్టం చేస్తూ 15-07-2025లో అర్చకుల పేరుమీద ఉన్న రికార్డులను రద్దు పరుస్తూ అదేస్థానంలో ఉరవకొండ గవిమఠం పేరును మార్చడం జరిగిందన్నారు. కర్నాటక రాష్ట్రంలోని దాదాపు కోటి రూపాయలు విలువైన గవిమఠ సాంస్థనానికి చెందిన భూమిని అక్రమార్కుల చెర నుండి పరిరక్షించడం జరిగిందని ఉత్తరాకారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి వివరించారు. కాగా గవిమఠ సంస్థానం ఆస్తుల పరిరక్షణకు ఎనలేని కృషి చేస్తున్న ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి చొరవపై వీరశైవ సంక్షేమ సమాజం హర్షం వ్యక్తం చేసింది. ఈ సమావేశంలో వీరశైవ సంక్షేమ సమాజం అధ్యక్షులు పాటిల్ నాగన్నగౌడ్ కార్యదర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్, రాకెట్ల మఠం వీరేష్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎల్‌సీ 9, 10 డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదల

**-హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు**

**ఉరవకొండ, జూలై 31 ప్రభాతవార్త**

హెచ్‌ఎల్‌సీ 9, 10 డిస్ట్రిబ్యూటరీలకు గురువారం అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతుల సమక్షంలో నీటిని విడుదల చేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో ఉదయం హెచ్‌ఎల్‌సీ జేఈ మహబూబ్‌బాషా సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నెరమెట్ల గ్రామం వద్ద 10వ డిస్ట్రిబ్యూటరీకు, వన్నల్లి,-హోనూ న్నరు మధ్య 9వ డిస్ట్రిబ్యూటరీకు అధికారికంగా నీటిని విడుదల చేశారు. దీంతో కాలువ కింద పంటలు సాగు చేసుకోవడానికి ఇదివరకే సర్వ సిద్ధం చేసుకున్న రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎల్‌సీ సాగునీటి సంఘం అధ్యక్షులు సుంకన్న, 12వ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు రాజాల తిప్పారెడ్డి, 9వ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు మహేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజాల శ్రీధర్‌రెడ్డి, నాగేషు, సుధాకర్, హైస్కూల్ ఎస్‌ఎంసీ ఛైర్మెన్ చిదానంద, ఫీల్డ్ అసిస్టెంట్ చిదానంద తదితరులు పాల్గొన్నారు.



నెరమెట్లవద్ద 10వ డిస్ట్రిబ్యూటరీకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# స్కూల్ అసిస్టెంట్లు ఎంఈఓ గా అదనపు పదవి బాధ్యతలు స్వీకరించారు

**డీఈవో జీ కృష్ణప్ప ను కలిసిన ఎంఈఓ 1లు..**

**కొత్తచెరువు జూలై 31 ప్రభాతవార్త.**

శ్రీ సత్య సాయి జిల్లాలో 9 మంది వివిధ సబ్జెక్టు ల కి చెందిన స్కూల్ అసిస్టెంట్ టీచర్లు ఎంఈఓ1 (ఎఫ్ ఎ సి) గా అదనపు పదవి బాధ్యతలు గురువారం స్వీకరించారు అనంతరం సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప ను వారు డి ఈ ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు శ్రీ సత్య సాయి జిల్లాలో కొన్ని నెలలుగా ఖాళీగా ఉన్న ఎంఈఓ1 పోస్టులను జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ల కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కడప ఆర్జెడి శ్యామ్యుల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ మేరకు సత్య సాయి జిల్లాలో నూతనంగా 9మంది ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ టీచర్లు గురువారం ఆయా మండలాల ఎంఈఓ 1 గా పదవి బాధ్యతలు స్వీకరించారు. పెనుగొండ ఎంఈఓ1 గా పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రేడ్2 హెచ్‌ఎం రాఘవయ్య( ఎఫ్ ఎ సి) గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ముదిగుబ్బ మండల విద్యాశాఖ అధికారి1 గా తనకల్లు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గాజుల వెంకటా చలపతి, రామగిరి ఎంఈఓ1, ధర్మవరం ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ పనిచేస్తున్న ఎస్ వెంకటేశ్వర ప్రకాష్, చిలమత్తూర్ ఎంఈఓ1గా, పెనుగొండ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మ్యాథ మెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హనుమంత రెడ్డి , ధర్మవరం ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ స్కూల్ అసిస్టెంట్ పనిచేస్తున్న వెంకటేష్ ప్రసాద్ రామగిరి ఎంఈఓ 1గా, మడకశిర ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బి.అరవింద్ కుమార్ రొద్దం ఎంఈఓ1, ధర్మవరం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న దారప నేని సోమశేఖర్ నాయుడు కొత్తచెరువు ఎంఈఓ1 గా కదిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ పనిచేస్తున్న సి.కృష్ణమూర్తి రాజు ఆగలి ఎంఈఓ1గా, పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ప్రసాద్ గుడి బండ ఎంఈఓ1గా, పెనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయాలజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి.ఎన్ సత్యనారాయణకు అమరాపురం ఎంఈఓ1గా అదనపు బాధ్యతలు అప్పగించారు వారు ఆయా మండలాల ఎంఈఓ1గా పదవి బాధ్యతలు స్వీకరించారు.



డీఈఓ జి కృష్ణప్ప ను మర్యాదపూర్వకంగా కలసిన నూతన ఎంఈఓ లు దృశ్యం

03ATP31_03ATP31.qxd 31-07-2025 PM 11:20 Page 1



# లండన్‌లో ప్రతిభ చాటిన ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు మేఘన

## - క్వీన్ మేరీ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో టాపర్ గా నిలిచిన మేఘన
## - ధర్మవరపు మేఘనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు

అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు ధర్మవరపు మేఘన లండన్ యూనివర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్యే సునీత పెద్ద తమ్ముడు ధర్మవరపు బాలాజీ ప్రియసుధ దంపతుల కుమార్తె ధర్మవరపు మేఘన క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లో మార్కెటింగ్ బిజినెస్ మేనేజ్మెంట్‌లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేశారు. లండన్‌లో అతిపెద్ద యూనివర్సిటీల్లో నాలుగో స్థానంలో ఉన్న క్వీన్ మేరీ యూనివర్సిటీలో మేఘన అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు మేఘనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులతోపాటు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా లండన్‌లో ప్రతిభ కనబరిచారని సునీత అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మనం చదివే చదువు మన ప్రాంతంతో పాటు మన ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆమె సూచించారు. మేఘనతోపాటు ఆమె తల్లిదండ్రులు బాలాజీ, ప్రియ సుధకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.



పరిటాల సునీత మేనకోడలు మేఘన

# ఖాళీగా ఉన్న ఎంఈఓ స్థానానికి హెచ్‌ఎంలనే కాదు స్కూల్ అసిస్టెంట్లకు అవకాశం ఇవ్వాలి

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

ఖాళీగా ఉన్న ఎంఈఓ ఒక స్థానానికి ఎఫ్‌ఎసి(ఇంచార్జ్)లుగా ప్రభుత్వ యాజమాన్యంలోని హెడ్మాస్టర్‌లకు మాత్రమే కాకుండా స్కూల్ అసిస్టెంట్స్ తో కూడా భర్తీ చేయటానికి ప్రతిపాదనలు పంపమని పాఠశాల విద్యా శాఖ నుంచి ఆదేశాలు వచ్చాయని, దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరగా సంఘాల అభ్యంతరాలను తీసుకోకుండా ఇవాళ ఎఫ్‌ఎసి (ఇంచార్జ్) నియమించడాన్ని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, దేగావత్ రవీంద్రనాథ్ అభ్యంతరం వ్యక్తం చేసాము. అసలు జీవో నెంబర్ 154 ప్రకారం ఎంఈఓ ఒక పోస్టుకు కేవలం 13 మాత్రమేనని, అయినప్పటికీ మిగిలిన అన్ని 666 పోస్టులను ఎంఈఓ-1లుగా పరిగణిస్తూ పంచాయతీ రాజ్ యాజమాన్యంలోని సీనియర్ ప్రధానోపాధ్యాయులను పరిగణనలోనికి తీసుకోకుండా ఎంతో జూనియర్స్ అయినప్పటికీ కేవలం ప్రభుత్వ యాజమాన్యంలోని హెడ్మాస్టర్‌లతో భర్తీ చేస్తూ వస్తున్నారన్నారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వ యాజమా న్యంలోని సీనియర్ స్కూల్ అసిస్టెంట్స్ తో కూడా ఎఫ్‌ఎసి/ఇన్‌చార్జ్‌గా భర్తీ చేయటానికి 30లోపు విల్లింగ్ తెలియచేయమని ఉత్తర్వులు ఇచ్చారు. ఇదివరకే గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా ఉన్న పంచాయతీ రాజ్ ప్రధానోపాధ్యాయులకు అవకాశం లేదు కానీ ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్స్‌తో భర్తీ కూడా చేయటానికి ఆదేశాలివ్వటం పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల పట్ల తీవ్రమైన వివక్ష చూపించడమే నన్నారు.

# వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే ప్రధాన లక్ష్యం

## - అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జులై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చి దిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎంపిడిఓ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ ఫేజ్-2 అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని, అందులో భాగంగా మండల వ్యాప్తంగా 2835 మందిని నిరక్షరాస్యులుగా గుర్తించినట్లు వారిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దడమే లక్ష్య సాధనగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యా వాలెంటీర్ల నియామకం ద్వారా ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు బోధన అభ్యాసన కార్యాక్రమం వారి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాల గదిలో చేయడం జరుగుతుందన్నారు. 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరక్షరాస్యులందరికీ విద్యను బోధించడం జరుగుతుం దన్నారు. 18 సంవత్సరాలు నుంచి 40 సంవత్సరాలు వయస్సు గల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారిని విద్యా వాలెంటీర్లులగా నియమిస్తున్నట్లు, మొత్తం మండల వ్యాప్తంగా 284 మందిని ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకాన్ని ఆగస్టు 15న ప్రారం భించి జనవరి 26వ తేదిన ముగుస్తుందని మొత్తం 3 సంవత్సరాలు ఈ పథకం కొనసాగుతుందన్నారు.



ఎంపిడిఓ భాస్కర్

# గవర్నమెంట్ మేనేజ్మెంట్ ఎస్ఎలను ఎంఈఓ-Iలుగా నియమించడంపై ఆపస్ నిరసన

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

ఉమ్మడి సర్వీస్ నిబంధనలు అమలు కోసం ప్రత్యేక కమిటీ ద్వారా సాధించడానికి ఉపాధ్యాయ సంఘాలు ప్రయత్నిస్తున్న తరుణంలో మండల విద్యా శాఖ అధికారి-1లుగా కేవలం ప్రభుత్వ పాఠశాలల స్కూల్ అసిస్టెంట్లతో భర్తీ చేయడం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అవమానపరచడమే నని ఆపస్ నేతలు పేర్కొన్నారు. మొదటినుండి ప్రభు త్వాధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు వత్తాసు పలుకుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు విఘాతం కలిగిస్తున్నారన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ కు సంబంధించి కోర్టు కేసు పెండింగ్‌లో ఉండగా ఇలాంటి చర్యలు చేపట్టడం సరికాదన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మండల విద్యాశాఖ అధికారి ఖాళీలకు ప్రభు త్వ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కేటాయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆపస్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోందన్నారు. ఉపాధ్యా యులందరూ నిరసన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము (ఆపస్ ) అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి కోరారు. ఆగస్టు ఒకటో తేదీ శుక్రవారం పూర్తిగా నల్ల బ్యాడ్జిలు ధరించి పాఠశాలకు హాజరై విధులు బహిష్కరిం చవలసిందిగా కోరుచున్నామన్నారు.

### ఉల్లికంటి పల్లి గ్రామంలో ఇంటింటికీ సుపరిపాలన తొలి అడుగు

శింగనమల, జులై 31 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లికంటి పల్లి గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు చలమయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పెంచి అన్ని కుటుంబాలకు అండగా నిలిచిందని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తల్లికి వందనం పథకం అమలు చేసి చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు సంఘం అధ్యక్షులు బోయ సత్యనారాయణ, మట్లగొంది అనిల్ కుమార్, నగరూరు పెద్దన్న, ఓబుళరాయుడు, శేషు, నాగ భూషణ, రవి, శంకర, శ్రీరాములు, రవి శంకర్, పెద్ద సుబ్బరాయుడు, పోతు ల శంకర, నాగేంద్ర, నాగరాజు, నాగప్ప, లాలెప్ప, వన్నూరప్ప, రాజ్‌కుళ్లా యప్ప, నాగార్జున, ఆంజినేయులు, మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ప్రదర్శిస్తున్న టిడిపి నేతలు

### కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 31 ప్రభాతవార్త

తిరుమలలో వెలసిన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మంచి వర్షాలు కురిసి నియోజకవర్గ రైతులకు పుష్కలంగా పంటలు పండాలని, శ్రీ వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.



శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, కుటుంబ సభ్యులు

### నూతన స్పౌజ్ పింఛన్లు పంపిణీ : ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జులై 31 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా కొత్తగా 116 స్పౌజ్ పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ.. పింఛన్ల పంపిణీ నిర్ణీత సమయానికి ప్రారంభించాలన్నారు. భర్త చనిపోయిన మహిళలకు స్పౌజ్ పింఛన్లు రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసిందని, అందులో ఆకులేడు-1 ఐదు పింఛన్లు, ఆకులేడు 4 పింఛన్లు, పి.బండమీదపల్లి 7 పింఛన్లు, జులా కాలువ 11 పింఛన్లు కల్లుమడి 10, పెరవలి-6, రాచేపల్లి-9, సలకం చెరువు 9, శింగనమల 13, సోదన పల్లి 12, తరిమెల 12, ఉల్లికల్లు 6, వెస్ట్ నర్సాపురం 12, మొత్తం 116 పింఛన్లకు 4.64 లక్షలు లబ్దిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

### యస్‌వి కళాశాలలో ప్రేమ్ చంద్ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

స్థానికెస్‌వి డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ప్రేమ్‌చంద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రార్థన గీతంతో ప్రారంభమైంది. ప్రేమ్ చంద్ చిత్రపటానికి కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్‌రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. వైవస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా.యన్ఎవి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రేమ్‌చంద్ ప్రపంచం గర్వించ దగ్గ గొప్ప కథ, నవలాకారుడు అని చక్రధర్‌రెడ్డి పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రేమ్ చంద్ రచనల్లో ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ యన్.ప్రసాద్ తెలియజేశారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ప్రేమ్‌చంద్ రచనల్లోని సమాజములోని లోటుపాట్లను, స్త్రీలకు జరుగుతున్న అన్యాయా లను, మూఢనమ్మకాలను నిరసిస్తూ రచనలు చేశాడని ఉదాహరణతో తెలియజేశారు. ప్రేమ్‌చ ద్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనాథ్, తెలుగు విభాగ అధ్యక్షులు డా.ఇ.మురళీధర్, సంస్కృతం విభాగ అధ్యక్షులు డా.ఎ.ఆదెప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. వందన సమర్పణ అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ చక్రధర్‌రెడ్డి

### అంగరంగ వైభవంగా దేగలవారి పెళ్లి వేడుకలు

#### - హాజరైన పలువురు రాజకీయ ప్రముఖులు



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి శమంతకమణి


శింగనమల, జులై 31 ప్రభాతవార్త

జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి కుమార్తె లావణ్య-శివ వివాహ వేడుక జిల్లా కేంద్రంలోని బళ్లా కన్వెన్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవివి రాజేంద్ర ప్రసాద్, అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, శింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ఏడిసిసి బ్యాంకుచైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే యామినిబాల, బలపనూరు అశోక్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శిలు రామలింగారెడ్డి, దాదుల ఆదెన్న, తలారి ఆదినారాయణ, పర్వ తనేని శ్రీధర్‌బాబు, వైఎస్ఆర్‌సిపి నాయకులు మహాలక్ష్మి శ్రీనివాసులు తది తరులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నరసింహారెడ్డి

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

పెరవలి పిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూరపాటి నరసింహారెడ్డిని విజయవాడలో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్(ఎపిఎస్ఎపిఇ) కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. అనంతపురం జిల్లా ఎపిఎస్ఎపిఇ నాయకులు కేశవ మూర్తి, ప్రభాకర్, గోపాలరెడ్డి, రాజశేఖర్, లక్ష్మినారాయణ, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు అభినందించారు. నరసింహ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో వ్యాయామ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, క్రీడలలో రాష్ట్ర విద్యార్థులు ముందజలో ఉండటానికి రాష్ట్రప్రభుత్వానికి అన్ని విధాల సహకరిస్తామని తెలియజేశారు.



నరసింహారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

### మండలంలో రేపు జరిగే 17వ సాధారణ సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ హాజరుకావాలి

కూడేరు, జులై 31 ప్రభాతవార్త

మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కుళ్లాయిస్వామి తెలిపారు. ఈ సమావేశమునకు మండల స్థాయి అధికారులు అందరూ గతంలో నిర్వహించిన సమావేశంలో అడిగిన ప్రశ్నలకు సరియైన జవాబులు తెలుపుటకు సంబంధించిన రికార్డులు పట్టుకొని మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలన్నారు. అదేవిధంగా మండల పరిషత్ పరిధిలో గల ప్రజాప్రతినిధులు ఈ సమా వేశానికి హాజరు కావాలని ఎంపీడీవో స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలిపారు.

# వరుణుడి కటాక్షం లేదు.. పాలకుల కరుణా లేదు

## - వైసిపి హయాంలో జిల్లాలో 5.74 లక్షల మంది రైతులకు రైతు భరోసా సాయం అందేది - జగన్ అంటే కూటమి ప్రభుత్వానికి భయమెందుకు - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జులై 31 ప్రభాతవార్త

జిల్లాలో రైతాంగంపై వరుణుడి కటాక్షం లేకపోగా ఆదుకోవాల్సిన పాలకుల కరుణ కూడా లేకుండా పోయిందని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. ఖరీఫ్ ప్రారంభంలో అరకొరగా వర్షాలు కురిస్తే వేరుశనగ, పత్తి, ఆముదం, కందులు వంటి పంటలు సాగు చేస్తే వర్షాలు రాకపోవడంతో పంటలు కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడి గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. సాదారణ సాగు విస్తీర్ణం జిల్లాలో 15 లక్షలు ఎకరాలు కాగా ఇప్పటి వరకు 3.9 లక్షల ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలు సాగు చేసిని పరిస్థితి కనిపిస్తోందన్నారు. వర్షాలు రాకపోవడంతో ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి జిల్లాలోని మంత్రులు కానీ, ఎంపి, ఎమ్మెల్యేలు కానీ ఆలోచన చేయడం లేదని, అధికారులుకూడా అదే రీతిలో వ్యవహరిస్తుండటం దురదృష్టకరమన్నారు. అదే విధంగా వైఎస్.జగన్ హయాంలో రైతులకు రైతు భరోసా కింద జిల్లా వ్యాప్తంగా 5.74 లక్షల మందికి పెట్టుబడి సాయం అందేదని అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు ఇస్తామన్న చంద్రబాబు ఆ దిశగా సాయం అందించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. జిల్లాలో ఖరీఫ్, రబిలో ఇన్‌పుట్ సబ్సిడి గత ఏడాది ఇవ్వలేదని, ఈ ఏడాది కూడా అదే పరిస్థితికి తీసుకొస్తారా అని ఆయన ప్రశ్నించారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులను ఆదుకోవడానికి ప్రకటనలకే పరిమితం కాకుండా వాస్తవ పరిస్థితులో కూడా ఆ దిశగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. చంద్రబాబు వస్తే కరువు వస్తుందని రాయలసీమలో అంటారని, ప్రస్తుత పరిస్థితులు ఆ నానుడికి దర్పం పట్టే రీతిలో కనిపిస్తు న్నాయన్నారు. తుంగభద్ర డ్యాంలో పుష్కలంగా నీరు ఉన్నా సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ఆ నీరు సముద్రం పాలు అయి రైతులు అవస్థలు పడుతు న్నాయ న్నా రు. రైతులకు అవసర మైన ఎరువులను కూడా అందుబాటులో ఉంచడం లేదని పేర్కొ న్నారు. రైతాంగ సమస్యలపై ప్రభు త్వం స్పందించకుంటే కలిసి వచ్చే పార్టీ లు, రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటనలో పోలీసులు విధించిన ఆంక్షలను ఆయన ఖండించారు. ప్రజల వద్దకు మాజీ సీఎం వెళ్తే ప్రజలు రాకుండా, కలవకుండా జెసిబిలతో గ్రామాల చుట్టూ గుంతలు తీయడం, కంచెలు ఏర్పాటుప చేయడం, వేలాది మంది పోలీసులు మోహరించడం ఏవిధానం అని ఆయన ప్రశ్నించారు. దేశంలో అత్యంత ప్రజాధరణ అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్.జగన్ ఒక్కరని, ఆయనను ప్రజల నుంచి విడదీయడం ఎవరితరం కాదన్నారు. కేవలం వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని, 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడిన కూటమి నేతలు వైఎస్.జగన్ బయటికి వస్తుంటే ఎందుకంట భయపడుతున్నారని ప్రశ్నించారు. అవినీతిలో కూరుకుపోయి ఇచ్చిన హామీలు అమలు చేయక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు.



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

అనంతపురం జులై 31, ప్రభాతవార్త

రైతులు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. నవజీవన్ ఆర్గనైజేషన్, హీఫర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బయ్యర్స్, సెల్లర్స్ తో స్థానిక నగరంలోని ఓ సమావేశపు హాలులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మొదటిగా హీఫర్ కంట్రీ హెడ్ బెన్నీ ఆన్లైన్లో ప్రారంభించారు. హెచ్ హెచ్ ఎ ఐ బి ఎస్ ప్రాజెక్టు గురించి, నాటు కోళ్ల పెంపకం రైతు ఉత్పత్తిదారుల సంఘం గురించి రైతులకు వివరిం చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి, హార్టికల్చర్ ఆఫీసర్ జిల్లా అధికారి ఉమాదేవి,హీఫర్ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవికాంత్, నవజీవన్ ప్రెసిడెంట్ సహదేవయ్య, హీఫర్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ డాక్టర్ దర్శిత, హసీనా పాల్గొన్నారు. ఈ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ నవజీవన్ సంస్థ ద్వారా ఈ కోళ్ల పెంపకం అభివృద్ధి చేయడం చాలా మంచి కార్యక్రమాన్ని ప్రస్తుత కాలంలో కలిసితమైన ఆహారం వల్ల అనేక రోగాలు వస్తున్నాయని అన్నారు. అలాగే అగ్రికల్చర్, హార్టికల్చర్ పశుసంవర్ధక శాఖ ద్వారా కలుషితం లేని ఆహారం అందిస్తే అనేక రోగాలు రాకుండా ఉంటాయన్నారు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా ఆర్గానిక్ ఫార్మింగ్ విధానాన్ని రైతులకు అభివృద్ధి చేయాలని దాని ద్వారా కలుషితం లేని ఆహారం అందుతుందన్నారు. రైతులు చిరుధాన్యాలు పండించాలని ఆమె అన్నారు. వాటి ద్వారా భూసారం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మాధవి మాట్లాడుతూ మా ద్వారా అనేక రకాలైన విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని, పండించిన తర్వాత మేము తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అనంతరం మూడు రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుండి బయ్యర్స్ 12 ఎం ఓ యు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవజీవన్ అడ్మినేషనన్ ఆఫీసర్ రవి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ షర్మిల, నవజీవన్ సిబ్బంది పాల్గొన్నారు.





రైతులతో మాట్లాడుతున్న పశుసంవర్ధక శాఖ జెడి శ్రీలక్ష్మి



హాజరైన రైతులు

## ముగిసిన శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులకు గత నాలుగు రోజులుగా జరుగుతున్నటువంటి నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో పరిపాలనా అంశాలు, నాయకత్వ లక్షణాలపై ఇతర ముఖ్యమైన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఏపీసి శైలజ తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరైనటువంటి గుత్తి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులకు అవసరమైనటువంటి నాయకత్వ లక్షణాలను తెలియజేస్తూ అనేక రికార్డులు రిజిస్టర్‌లను ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాస రావు, శిక్షకులు, ఏఎంవో పని రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు ఘన సన్మానం

అనంతపురం జులై 31,ప్రభాతవార్త

నగరపాలక సంస్థలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న నాగరాజు నగరంలోని నేతాజి సుభాష్‌చంద్ర బోస్ ఉన్నత పాఠశాలలో క్లర్క్‌గా పనిచేస్తూ గురువారం పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్‌తో సహ ఉపాధ్యాయులు, నగరపాలక సంస్థ ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ 34 ఏళ్ళ సర్వీసులో ఎలాంటి వివాదాలు లేకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించిన ఘనత నాగరాజుకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు విజయ్‌కుమార్, లక్ష్మిదేవితో పాటు పలువురు విభాగాధిపతులు సూపరింటెండెంట్‌లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



నాగరాజు దంపతులను సన్మానిస్తున్న సహోద్యోగులు

## ఒక్క రోజు టిఓటి శిక్షణా కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

జియోట్యాగింగ్, జియోఫెన్సింగ్ మొబైల్ యాప్ యొక్క ప్రత్యక్ష అప్లికేషన్ పనితీరుపై గురువారం డిడబ్ల్యూఎంఎ మీటి ంగ్ హాల్‌లో ఇసి/జెఇలకు, ప్రతి మండలం నుండి ఒక్క టెక్నికల్ అసిస్టెంట్లకు ఒక రోజు టిఓటి శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. పని తీరుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో తెలియజేశారు. పిడి రాబోయే రోజుల్లో ఈ యాప్ యొక్క పని తీరు ఏ విధంగా ఉపయోగించాలి, జియో క్యాప్చర్ ఆఫ్ ఫోటోస్ సామాజిక తనిఖీలో ఏ విధంగా ఉపయోగపడుతాయి అని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో శ్రీనివాసులు, జిల్లా విజిలెన్స్ అధికారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## ఆటోలో నుంచి జారిపడి విద్యార్థి మృతి.

.గార్లదిన్నె జులై 31ప్రభాత వార్త :

గార్లదిన్నె మండలకేంద్రంలోని కల్లూరు లో గురువారం సాయంత్రం విషాద ఘటన చోటు చేసుకుంది.. సరస్వతి శిశుమందిరం పాఠశాలనుంచి విద్యార్థు లు రోజులాగానే ఆటోలో ఇంటికి బయలుదేరారు. ఇంటికి చేరువలో ఉన్న విద్యార్థి టి తనుజ ప్రమాదవశత్తు ఆటోలో నుంచి జారి ఆటో కింద పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు..ఈ విద్యార్థిది నేడు పుట్టినరోజు కావడం విశేషం ఇంతలోనే తిరిగిరాని లోకాలకు వెళ్లావంటూ తల్లిదండ్రులు, కుటుంబ సభ్య లు బోరున విలపించారు..అమ్మ నాన్నలు నాగసునీత, వెంకటనాయుడులకు ఇద్దరు సంతానం కూతురు తనుజ వయస్సు (10), కొడుకు(8)వీరి స్వంత ఊరు పెద్దవడుగూరు మండలం, వీరన్నపల్లి గ్రామం. .బ్రతుకు తెరువు కోసం కల్లూరు గ్రామానికి సంవత్సరం క్రితం కొండకింద ఇందిరమ్మ కాలనలో ఇంటిని అద్దెకు తీసుకోని కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు..

## ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు అడ్మిషన్

అనంతపురం న్యూటౌన్, జులై 31 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల్లో మొదటి సంవత్సరం మొదటి లిస్ట్, కౌన్సిలింగ్ ద్వారా సీట్ల భర్తీ తరువాత ఇంకనూ మిగిలి ఉన్న సీట్లకు డైరెక్ట్ అడ్మిషన్ కల్పించబడునని జిల్లా సమన్వయ అధికారి కె.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరం రెగ్యులర్‌గా కాని, సప్లిమెంటరీ ఫలితాల్లో పాస్ అయిన విద్యార్థులు అర్హులన్నారు.

## ఎస్సై రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్, జులై 31 ప్రభాతవార్త : అనంతపురం రూరల్ మండల ఎస్సై రాంబాబు పుట్టినరోజు సందర్భంగా రాచనపల్లి పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు ఆయన చాంబర్లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ రాంబాబు భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్దెల మంజునాథ్, యాదవ సాధికార సమితి అధ్యక్షులు బిల్లా నాగరాజు, రాప్తాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ, టిడిపి నాయ కులు వెంకటరాముడు, వీరేష్, రాజా, దస్తగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎస్సై రాంబాబు.

### పంచాయితీ కార్యదర్శిల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోండి

#### - రాజేంద్ర ప్రసాద్‌ను కోరిన వర్లల శంకర్

అనంతపురం సిటీ, జులై 31 ప్రభాతవార్త


పంచాయితీ కార్యదర్శిలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ పంచాయితీ కార్యదర్శి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్‌ను వర్ల శంకర్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శిలు గురువారం నగరంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శిలు ఎదుర్కొంటున్న ఇఓగా పేరు మార్పు, గ్రేడ్ ఇస్టం తగ్గింపు, జిఎస్‌డబ్ల్యూఎస్ సర్వేల ఒత్తిడి వంటి సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యల పరిష్కారానికి సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపాలని వారు కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు కమల కరుణ, రాఘువేంద్ర, రఘు, బెన్ని బాబు, హరినాథ్, నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే మాకు ముఖ్యం

### - టిడిపి ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిన గుమ్మనూరు ఈశ్వర్



టిడిపి ఇంఛార్జ్ ఈశ్వర్‌ను సన్మానించిన తెదేపా శ్రేణులు

పామిడి జులై 31 ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే మాకు ముఖ్యమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని 11వ,వార్డులో లోఓల్టేజ్ సమస్యకు పరిష్కారం కోసం ఏపీఎస్పీ డీసీఎల్ అధికారులు నెలకొల్పిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం టిడిపి ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే అభివృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు.లోఓల్టేజ్ కారణంగా మేమంతా ఇబ్బందులకు గురువుతున్నామని ప్రజలు ఈశ్వర్ దృష్టికి తీసుకురావటంతో స్పందించిన ఆయన ఏఈ మధుసూదన్‌తో చర్చించి విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌ను ఏర్పాటు చేయించిన విషయం తెలిసిందే. అనంతరం నీలూరు జాతీయ రహదారి వద్ద గుమ్మనూరు ఈశ్వర్‌ను కలిసిన గ్రామస్థులు టిడిపి శ్రేణులు ఆయన పాటు పార్టీ నేతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఈ మధుసూదన్,పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరమితి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి,గుత్తి మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్,మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకరచౌదరి,టిడిపి క్లష్టర్ ఇంఛార్జ్ జింకల సంజీవకుమార్,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మా మోహన్,చీమల రాము,నగర పంచాయితీ మాజీ చైర్మెన్ గౌసుపీరా,కరూరు శివశంకర,రామాం జినేయులు,ప్రతాప్‌రెడ్డి, నిరంజన్,గంగాధర్,బాబావలి , హమాలి గోపాల్,శివ అభిరాం,తదితరులు పాల్గొన్నారు.

# పెనుకొండపై పరిటాల రవి ముద్ర చెరిగిపోదు

## - ఆయన ఎప్పటికీ గుర్తుండేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం
## - మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు పరిటాల సునీత ప్రత్యేక కృతజ్ఞతలు

అనంతపురం, జులై 31 ప్రభాతవార్త బ్యూరో

పెనుకొండ నియోజకవర్గంపై మాజీ మంత్రి, టిడిపి నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యే కంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయం చేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు.



ఏర్పాటు చేయనున్న పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహం



మంత్రి సవితతోపాటు ఎమ్మెల్యే పరిటాల సునీత

అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్బంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు.

# సంక్షేమం ద్వారానే పేదరిక నిర్మూలన.

## ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని చంద్రబాబు లక్ష్యం

రాయదుర్గం జులై 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాల న్నదే చంద్రబాబు లక్ష్యమని అందుకే ప్రతి కుటుంబానికే సంక్షేమాన్ని అందించి పేదరిక నిర్మూలన చేపట్టాలన్నదే ఆయన లక్ష్యమని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు ఆగస్టు 15 నుంచి మహిళలకు, అక్క, చెల్లెలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోనీ 25వ వార్డులో గురువారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల్లో తామిచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో పెన్షన్ రూ.4వేలు అందిస్తున్నామన్నారు. కూటమి పాలనలో తమ బిడ్డలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ప్రజలు హర్షిస్తున్నా రన్నారు. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామ న్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో త్వరలోనే రైతులకు డబ్బులు అందు తాయన్నాయి. ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ఏడాదిలో ఇన్ని హామీలు అమలుచేయడం ఒక చంద్రబాబుకు తప్ప మరో నాయకుడికి వీలుకాదన్నారు. ముఖ్యమంత్రి చల్లని పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు. వార్డు, గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా కూటమి పాలనపై సంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇదే విధమైన సహకారం ప్రభుత్వానికి అందించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, వార్డు ఇంఛార్జ్ ఆటో వెంకటేశులు, వై.వెంకటేశులు, పూజారి శివ,ప్రశాంతి, పద్మజ, బండి భారతి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

# అన్నదాత సుఖీభవ పథకానికి 40,754 మంది రైతులు అర్హులు..!

## - వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో ఈకేవైసీ పూర్తికాని రైతులు 1,076 మంది
## - ఆగస్టు 2వ తేదీ నుండి రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్న ప్రభుత్వం

ఉరవకొండ, జులై 31 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్-6 హామీల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని 4 మండలాలకు చెందిన 40,754 మంది రైతులు అర్హులుగా వ్యవసాయశాఖ గుర్తించింది. మరో 1,076 మంది రైతులు ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించి ఆధార్ సీడింగ్, ఈ-కేవైసీ, ఎన్సీపీఐ మ్యాపింగ్ పూర్తి చేసిన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడత నిధులను జమ చేయనుంది. అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకు 20,000 రూపాయలు సాయం అందించనున్న విషయం తెలిసిందే. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 14,000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6,000 రూపాయలు అందించనుంది. తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద 5,000 రూపాయలు, పీఎం కిసాన్ కింద 2,000 రూపాయలు కలిపి 7,000 రూపాయల సాయాన్ని రైతుల బ్యాంకు ఖతాల్లోకి జమ చేయనుంది. దీంతో ఉరవకొండ డివిజన్‌లోని 40,754 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందులో ఉరవకొండ మండలానికి చెందిన 8,818 మంది రైతులు, గుంతకల్లు మండలానికి చెందిన 10,579 మంది రైతులు, వజ్రకరూరు మండలానికి చెందిన 10,845 మంది రైతులు, విడపనకల్లు మండలానికి చెందిన 10,512 మంది రైతులు అర్హులుగా ప్రయోజనం పొందనున్నారు. మిగిలిన 1,076 మంది రైతులను నాన్ ట్రేస్డ్, డెత్, ఆధార్‌తో బ్యాంకు ఖాతాకు లింక్ కాకపోవడం, బ్యాంకు ఖాతా ఇన్‌యాక్టివ్, ఈ-కేవైసీ పూర్తి కాకపోవడంతో ప్రభుత్వ సాయం అందు కోలేకపోతున్నట్లు తెలుస్తోంది. వీరిని కూడా అర్హులుగా గుర్తించి పెండింగ్ ప్రక్రియలను పూర్తి చేయడానికిగాను వ్యవసాయ ప్రత్యేక పిర్యాదులను స్వీకరించ నున్నట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తుండటంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.




# వృత్తి ధర్మం, సమయపాలన ఆమెకు రెండు కళ్లు

## : పదవీ విరమణ పొందిన పుష్పాంజలిపై ప్రశంసల వర్షం

యాడికి(తాడిపత్రి), జులై 31, ప్రభాతవార్తః పెద్దపప్పూరు మండలంలోని చీమలవాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన పుష్పాంజలికి వృత్తి ధర్మం, సమయపాలన రెండు కళ్లు అని పలువురువక్తలు ప్రశంసించారు. చీమలవాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం ఆమెకు నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, విశ్రాంత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై ఆమె సేవలను కొనియాడారు. మృదు స్వభావిగానూ, కలుపుగోలు వ్యక్తిత్వంతోనూ పుష్పాంజలి అందరి మన్ననలు పొందారని, 2017 నుంచి 2025 వరకు చీమలవాగుపల్లిలో విధులు నిర్వహించిన ఆమె సేవలు అనుసరణీయమని ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం తెలిపారు. సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహించిన దాదాపు 18 ఏళ్లలో ఒక వైద్య సెలవు కూడా తీసుకోలేదని, 2024లో ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు తీసుకోవడం ఆమె పనితీరుకు నిదర్శనమని కోనుప్పలపాడు ప్రధానోపాధ్యాయులు చిన్నపెద్దన్న పుష్పాంజలి సేవలను అభినందించారు. ఆమె 29 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో ఎక్కడా పని ఒత్తిడి నుంచి తప్పించుకోలేదని, తన పూర్తి సమయాన్ని విద్యాబోధనకు కేటాయించి వివాదరహితురాలిగా అందరి మెప్పు పొందడం ప్రశంసనీయమని, ఆమె సేవలను కవిత రూపంలో ఓబుళరెడ్డి అనే ఉపాధ్యాయుడు ఆవిష్కరించడం సంతోషంగా ఉందని విశ్రాంత ఉపాధ్యాయులు సుందరరావు, మహబూబ్ సాహెబ్ తదితరులు అభిప్రాయ పడ్డారు. ఉపాధ్యాయులు అనవసర విధుల ఒత్తిడితో నలిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పదవీ విరమణ పొందుతున్న పుష్పాంజలి ధన్యురాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస యాదవ్ పేర్కొన్నారు. అనంతరం పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలతో పుష్పాంజలి, నాగభూషణం దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు రవికుమార్, ఓబుళపతి, ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, చిన్న ఎద్దన్న, సర్పంచి రంగేశ్వరరెడ్డి, నాయకులు చవ్వా గోపాల్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, యాడికి, పెద్దపప్పూరు మండలాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు, బంధువులు, ఆత్మీయులు పాల్గొన్నారు.



సత్కారం అందుకున్న పుష్పాంజలి,నాగభూషణం దంపతులు

# అట్టహాసంగా ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

## - కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి
## - ఆమడగూరు మండల ప్రజల కలను నెరవేర్చిన సర్పంచు షబ్బీర్

అమడగూరు, జులై 31 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్పలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వారికి నాయకులు బాణసంచా, డప్పువాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత 40 సంవత్సరాల ఆమడగూరు ప్రజలు కలను నెరవేర్చిన ఘనత సర్పంచు షబ్బీర్‌కే దక్కుతుం దన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అతి చిన్న వయసులో నియోజకవర్గంలోని సమస్యల గురించి అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల కోసం శ్రమిస్తున్నారని అలాంటి పల్లె కుటుంబానికి తాము రుణపడి వుంటామని నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఆమడగూరు యూత్ దొడ్డం అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, రాష్ట్ర పట్టణ మౌలిక ఆర్థిక వసతుల కార్పోరేషన్ డైరెక్టర్ కాలేనాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు దేవర శ్యామ్‌బాబునాయుడు, తహశీల్దార్ రామనాథరెడ్డి, రాజారెడ్డి, నాగూర్, ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఆది, హైదరవలి, లచ్చి, డైమండ్ అంజి, మూర్తి, రామాంజులు, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు వి.కిష్టప్ప, ఒడిసి కన్వీనర్ జయచంద్ర, కొత్తచెరువు కన్వీనర్ వల్లీపి శ్రీనివాసులు, నిజాంవలి, ఎంపిటిసి కె.శీనా, వంటూరు ఆదినారాయణరెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఇ.ఆంజనేయులు, కె.శ్రీనివాసులు, ఇ.రామప్ప, మండలం డీలర్లు, మాజీ ఎంపిపి రామచంద్ర, బోడెప్ప, బాబురెడ్డి, రమణారెడ్డి, రామనాయక్, నంజప్ప. కె.రెడ్డప్ప, పిఏ సంతోష్‌రెడ్డి, బాషా, బాలగాండ్ల చెన్నప్ప, బిసి సెల్ పి.మస్తానప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిలు ర్యాలీగా వస్తున్న దృశ్యం



ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణలో మాట్లాడు తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

# ఆధ్యాత్మికతతో ఆనందం ఆరోగ్యం

రాయదుర్గం జులై 31 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానవుని జీవితంలో ఆనందం ఆరోగ్యం కలుగుతుందని ఏపీ ఎస్ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు పేర్కొ న్నారు గురువారం రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూల నాగరాజు మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి పుణ్యకార్యాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారానే ప్రజల్లో ఐక్యమత్యంగా ఉంటారని అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ఐకమత్యంగా ఉండి కలిసికట్టుగా సాధించుకోవాల న్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహానికి జలాభిషేకం చేసి పూలమాలసమర్పి ంచారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందించటం గర్వంగా భావిస్తున్నానని, ఈ కార్యక్రమంలో వాల్మీకి మండల ముఖ్య నాయకులు చెన్నప్ప గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న పూల నాగరాజు

# రైతుల బాగు కోసమే కాలువ విస్తరణ పనులు

## - సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జులై 31 ప్రభాతవార్త

రైతన్నల బాగు కోసమే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు త్వరతగతిన పూర్తి చేశామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం కర్నూలు జిల్లా సరిహద్దు మద్దికెర మండలం, యడవలి గ్రామం వద్ద హంద్రీ నీవా కాలువ నుండి గుంతకల్లు, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలకు ఆ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్‌కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 3 నెలల వ్యవధిలోనే కాలువ విస్తరణ పనులు పూర్తి చేసి 11 వందల క్యూసెక్కుల సామర్థ్యం వున్న కాలవను 2600 క్యూసెక్కులకు పెంచామన్నారు. వైటి చెరువు నుండి గుత్తి చెరువుకు కూడా త్వరలోనే నీటిని విడుదల చేస్తామన్నారు. గత పాలకులు గుత్తి చెరువును ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అనంతరం ఆయన జి.కొట్టాల గ్రామం వద్ద వున్న తూము నుండి జిబిసి కెనాల్, చిప్పగిరి, హాలహర్వి మండలాలకు సాగునీటిని విడుదల చేశారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 18వ విడత కింద 24 మందికి గాను 9.78 లక్షలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటి దన్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధచూపి నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమ న్నారు. ఇప్పటిదాకా దాదాపు 2 కోట్లకు పైగా లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతృప్తిగా వున్నారని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షుడు బోయ గుణశేఖర్, మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమ బిందు, నాయకులు ఫజులు, యుగంధర్‌చౌదరి, నందీశ్వర్, మాతృనాయక్, తదితరులు పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, శ్యామ్‌కుమార్‌లు



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే

# మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి

## భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న మోడీని గద్దె దింపుదాం - ఏడాది కిందటి చంద్రబాబు ఇప్పుడు మారిపోయాడు - రాప్తాడు నియోజకవర్గ సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం రూరల్,జులై 31 ప్రభాతవార్త:

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూలదోసి స్వతంత్ర భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్నిమారుస్తామంటున్న ఎన్డీఏ ప్రభుత్వ నుండి దేశాన్ని కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర పోరాటం చేయాల్సి వస్తుందని దీనికి దేశ ప్రజలంతా సిద్ధంగాఉండాల్సి న సమయం ఆసన్నమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ సిపిఐ 6వ మహాసభలు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగా యి. మహాసభ కంటే ముందు జరిగిన మహా ప్రదర్శన గ్రామ ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా హాజరై రామకృష్ణ మాట్లాడుతూ వందేళ్ల కిందట దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం రాజ్యమేలుతున్న సందర్భంలో వారికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ, జాతీయ కాంగ్రెస్ ఈ రెండు పార్టీలే ఉద్యమం చేసి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టాయని గుర్తు చేశారు. దోపిడీకి, దుర్మార్గానికి వ్యతిరేకంగా ఎంతో మంది మహనీ యులు జైలు పాలయ్యారని గాంధీ నాయ కత్వంలో జరిగిన పోరాటాలకు జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు నాయకత్వం వహించాయని చెప్పారు. ఇలాంటి భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యా ంగం కారణంగా ప్రజాస్వామ్యం లౌకిక, కులాలు, మతాలు సమన్వ యంతో ముందుకెళ్తుంటే 11 ఏళ్ల కిందట అధికారంలోకి వచ్చిన మతోన్మాద బిజెపి ప్రభుత్వం అంచలంచెలుగా వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందని ఆరోపిం చారు. ఇటీవల పాకిస్తాన్ కు ఇండియాకు జరిగిన యుద్ధాన్ని తామే ఆపిన ట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిస్తే కనీసం దాన్ని దేశ ప్రధాని మోడీ ఖండించిన పాపాన పోలేదని మండిపడ్డారు. దేశంలో 55 శాతం రైతులు తమ ఆస్తులను బ్యాంకుల్లో, సొసైటీలో తాకట్టు పెట్టి అప్పులు చేసుకున్నా రని వారందరూ గిట్టుబాటు ధర లేక ఆత్మ హత్యల బాటపడుతున్నారన్నారు . నాలుగు నెలలకు ఒకసారి ఢిల్లీకి వెళ్తున్న చంద్రబాబు రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఒక్క రాగి పైసా కూడా తేలేదన్నారు. రైతులకు ప్రకటించిన 20వేలు ఆర్థిక సహా యం ఇంతవరకు అందించలేదని రైతులను బిక్షాగాలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఒక శాతం ఉన్న వర్గాలకు 40 శాతం సంపద చేరి పోతుందని, మిగిలిన వారంతా పేదరికంలో మగ్గుతున్నారని ఆవేదన చెందారు. చంద్రబాబుది వంకర బుద్ధి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చం ద్రబా బు రైతులు, కర్నూలు అనంతపురం, చిత్తూరు కడప జిల్లాలో పండుతున్న టమోటా, మామిడి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడి పోతుంటే పట్టనట్లు వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. విజయవాడలో కోట్ల విలువైన ఆర్టీసీ స్థలాలను లులు కంపెనీకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అమరావ తిలో 54 వేల ఎకరాలు చంద్రబాబు తన దగ్గర ఉంచుకున్నప్పటికీ ఇంకా భూదాహం తగ్గలేదని 40వేల ఎకరాలు కావాలని ప్రకటన చేస్తు న్నడం హాస్యాస్పదమన్నారు.5 వేల ఎకరాల్లో విమానాశ్రయం, 15 ఎకరాలతో రైల్వే స్టేషన్ నిర్మిస్తానని చంద్ర బాబు ప్రకటించడానికి తప్పు పట్టారు. దీన్నివ్యతిరేకించాలని రాష్ట్రప్రజల కుపిలుపునిచ్చారుచంద్రబాబు ఆలోచన విధానంలో మార్పు రాదని జనమే ఆయన్ని మార్చాలని సూచిం చారు. మహిళలకు నెలనెలా రూ.1500 ఇస్తా మని ఎన్నికల్లో హామీ ఇచ్చినప్పటికీ అందించకపోవడం బాధాకరమన్నారు విద్యుత్ చార్జీల భారంపై ఈనెల ఐదున విద్యుత్ శాఖ కార్యాల యం ముందుధర్నా లునిర్వహి స్తున్నా మని ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు . చంద్ర బాబుకు ఈ ఏడాది పాలనలో ప్రజలు జీరో మార్కులు వేశారని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు సాగునీరు తాగునీరు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.కుడికాలువ, హంద్రీ నీవా ద్వారా రాప్తాడు నియోజ కవర్గంలోని అన్ని చెరువులకు సాగునీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉందని దీనికోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత కూడాఈవిషయములో రైతాంగ సమస్యల పట్ల సానుకూలం గావ్యవ హరించాలని జగదీష్ సూచించారు. ఈ మహాసభలో జిల్లాకార్య దర్శిసి. జాఫర్, సహాయ కార్యదర్శిలు పాళ్యం నారాయణస్వామి, చిరుతల మల్లికా ర్జునలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, ఎన్.శ్రీరాములు, బి. కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ. పద్మా వతి, సి. లింగమయ్య, బి. రమణయ్య, రాజేష్, నాగరాజు, ఏఐ ఎస ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. కుల్లాయి స్వామి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు మండల కార్యదర్శిలు రమేష్, రవీంద్ర, నీళ్లపాల రామ కృష్ణ, రూరల్ మండల సహాయ కార్యదర్శి నరేష్, ఏఐఎస్ఎఫ్ నియోజ కవర్గ కార్యదర్శి వంశీ, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, ఏఐటియుసి ఆటో యూనియన్ నాయకులు రాజు, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.



: గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

# ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

## - సుపరిపాలన తొలి అడుగులు లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, జులై 31 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలంలోని కటారుపల్లి క్రాస్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోకి ప్రవేశించగానే నాయకులు కార్యకర్తలు బాణాసంచ పేల్చుతూ పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కరపత్రాలను అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు రెట్టింపు స్థాయిలో పింఛన్లను పంపిణీ చేశామన్నారు.

దీంతో వితంతువుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని తెలియజేశారు. ముఖ్యంగా మద్యం కుంభకోణం లో జగన్ కంపెనీ అంతా కురుపోయారని ఎద్దేవా చేశారు. అతను మీద అతనికే నమ్మకం పోయిందన్నారు. ప్రజలు కూడా జగన్ మీద ఆత్మవిశ్వాసం కోల్పో యారని తెలిపారు. విద్వేషాలు ద్వారా జగన్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమ ర్శిం చారు .అదేవిధంగా మా ప్రభుత్వము వస్తే ఎగరేసి తంతామంటూ మాజీ మంత్రి రోజా మా ట్లాడడం విడ్డూరంగా ఉం దన్నా రు. ప్రజలు ఎగిరెగిరి తన్ని 11 సీట్లు ఇచ్చినప్ప టికీ ఇంకా నీకు బుద్ధి రాలే దా రోజా అంటూ విమర్శించారు. అదేవిధంగా బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ అంటూ నేడు ప్రజల్లోకి వెళ్లే కార్యక్ర మాలు చేస్తున్నారన్నారు. కార్యకర్తలకి వారిపై నమ్మకం పోయిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార నిర్వాహ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, తెదేపా మండల కన్వీనర్ కొండయ్య, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, తాసిల్దార్ బాబురావు, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే

# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ జులై 31 ప్రభాతవార్త

అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,80,418 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 2,74,210 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 5,579 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 629 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ అశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ల పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ